

2 లో

## రక్తదానంతో సామాజిక సేవకు యువత బాట,

- గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సామూహిక రక్తదాన శిబిరం

ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 21 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:12

# చెత్త నిర్వహణకు మరిన్ని చర్యలు



- రూ.80 కోట్లతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులు
- కేంద్ర మంత్రి బండి సంజయ్






**కరీంనగర్ బ్యూరో , సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలో చెత్త నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఆదివారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మిగతా 2 లో





# భారీ వర్షంతో కరీంనగర్ అతలాకుతలం

- నీట మునిగిన రోడ్లు.. ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు
- వర్ష ప్రభావిత ప్రాంతాల్లో మేయర్, డిప్యూటీ మేయర్ పర్యటన

**కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** నగరంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు సంయుక్తంగా పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. 52, 53, 59, 60, 64వ డివిజన్లతో పాటు సాయినగర్, కాశ్మీర్ గడ్డ, ముకరంపుర, జ్యోతినగర్ తదితర ప్రాంతాలను సందర్శించారు. మిగతా 2 లో

# చెత్త నిర్వహణకు మరిన్ని చర్యలు

మొదటిపేజీ తరువాయి







ప్రతి డివిజన్‌లో చెత్త సేకరణకు ఒక్కో ట్రైసైకిల్‌ను మున్సిపల్ సిబ్బందికి అందజేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా కొనుగోలు చేసిన ఫాగ్ మిషన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అదనంగా ట్రాక్టర్లను కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించేందుకు రూ.17 కోట్లతో బయోమైనింగ్ పనులకు టెండర్లు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. మరో రూ.80 కోట్ల యూసీఎఫ్ నిధులతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులు, రూ.16 కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

### ఫాంహౌజ్ సందర్శనపై విమర్శలు

కాంగ్రెస్ నేతలు ఫాంహౌజ్‌ను సందర్శించడం పెద్ద జోక్‌గా బండి సంజయ్ అభివర్ణించారు. కేసీఆర్ ఫాంహౌజ్ ఏమైనా టూరిజం కేంద్రంగా మారిందా అని ప్రశ్నించారు. ప్రైవేట్ భూములను సందర్శించే అధికారం కాంగ్రెస్ నేతలకు ఎక్కడిదని ప్రశ్నించారు. ఫాంహౌజ్‌లో ప్రభుత్వ భూములు ఉన్నాయని భావిస్తే అధికారులను పంపి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను ముఖ్యమంత్రి బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 22ఏ జాబితా కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బండి సంజయ్ అన్నారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు 22ఏ అంశాన్ని తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సమస్యను పరిష్కరించకపోతే తదుపరి కార్యాచరణ చేపడతామని, అవసరమైతే న్యాయపరమైన పోరాటం చేస్తామని తెలిపారు.

### గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

కరీంనగర్‌లో గణేశ్ నవరాత్రి నిమజ్జన ఉత్సవాలను గతం కంటే ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. ఈసారి అధిక బడ్జెట్ కేటాయించామని చెప్పారు. గణేశ్ ఉత్సవాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి, ధార్మిక వాతావరణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. కరీంనగర్ ప్రశాంతతకు మారుపేరుగా నిలిచేలా అందరూ సహకరించాలని అన్నారు.

### ఖైరతాబాద్ ఉప ఎన్నికపై వ్యాఖ్యలు

ఖైరతాబాద్ ఉప ఎన్నికను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించిందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికల్లో పోటీ బీజేపీ, బీఆర్ఎస్ మధ్యనే ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ తమకు పోటీ కాదని పేర్కొన్నారు. దానం నాగేందర్ తనను తాను ఖైరతాబాద్ వినాయకుడితో పోల్చుకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. వినాయకుడిని చివర్లో నిమజ్జనం చేస్తారనే విషయాన్ని గుర్తుంచుకుని జాగ్రత్తగా ఉండాలని వ్యాఖ్యానించారు. దానం నాగేందర్ నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను రాజకీయంగా నిమజ్జనం చేయడం తథ్యమనిబండి సంజయ్ తెలిపారు.

# భారీ వర్షంతో కరీంనగర్ అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి

### తక్షణ సహాయ చర్యలు

నీరు నిలిచిన ప్రాంతాల్లో వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డీఆర్ఎఫ్ బృందాలు, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ కార్మికులు, జవాన్లు సమన్వయంతో పనిచేస్తూ నీటి తొలగింపు చర్యలు చేపట్టారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలు కొనసాగించారు.

### శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక

భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మేయర్, డిప్యూటీ మేయర్ తెలిపారు. రాబోయే వర్షాకాలం నాటికి సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైన పనులు పూర్తి చేసి నీటి నిల్వ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, కొంపెల్లి శ్వేత-రామన్, మాజిద్ హుస్సేన్, ఇబ్రహీం, పడాల శ్రీజ-అజయ్, బీజేపీ నాయకుడు కటకం లోకేష్ కుమార్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.







# రక్తదానంతో సామాజిక సేవకు యువత బాట,

మొదటిపేజీ తరువాయి

ఎండపల్లి,సెప్టెంబరు 20, ప్రజా జ్యోతి

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని గొడిశెలపేట గ్రామంలో రాక్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో సామూహిక రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వెల్గటూర్ ఎస్ఐ పి, ఉదయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ. రాక్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని సూచించారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడంలో యువత ముందుండాలని, సమాజ సేవలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ పాల్గొని రక్తదానం చేశారు. ఆమెతో పాటు గ్రామానికి చెందిన సుమారు 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం పట్ల గ్రామస్థులు రాక్‌స్టార్ యూత్ సభ్యులను అభినందించారు.

# దొంగలకు అడ్డాగా మారుతున్న కరీంనగర్,,?

## - ఏటీఎంల నుంచి జ్యువెలరీ షోరూమ్ వరకు..

## - వరుస దోపిడీలతో ఉలిక్కిపడుతున్న నగరం- గ్యాస్ కట్టర్లు.. గన్స్.. కత్తులతో రెచ్చిపోతున్న దుండగులు!

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

ఒకప్పుడు ప్రశాంత నగరంగా పేరున్న కరీంనగర్.. ఇప్పుడు వరుస చోరీలు, దోపిడీలతో వార్తల్లోకి ఎక్కుతోంది. ఏటీఎంలను గ్యాస్ కట్టర్లతో కోసి నగదు దోచుకునే ముఠాల నుంచి.. ఇళ్లలోకి చొరబడి కుటుంబ సభ్యులను బంధించి కోట్ల విలువైన నగదు, బంగారం ఎత్తుకెళ్లే దుండగుల వరకు.. నగరంలో నేరాల తీరు ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు నగరం నడిబొడ్డునే తుపాకులతో దూసుకొచ్చిన దుండగులు జ్యువెలరీ షోరూమ్‌లో కాల్పులు జరిపి భారీగా బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన ఘటన కరీంనగర్ భద్రతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తింది.

### ఏటీఎంలకు గ్యాస్ కట్టర్‌తో కన్నం!

తాజాగా దుర్శెడ్, తిమ్మాపూర్ ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారుజామున రాత్రి రెండు ఎస్బీఐ ఏటీఎంలను దుండగులు టార్గెట్ చేయడం కలకలం రేపింది. స్కార్పియో వాహనంలో వచ్చిన ముఠా గ్యాస్ కట్టర్లతో ఏటీఎంలను ధ్వంసం చేసి నగదు అపహరించినట్లు సమాచారం. రెండు చోట్లా ఒకే తరహాలో చోరీ జరగడంతో ఇది పక్కా ప్రణాళికతో జరిగిన వరుస దోపిడీగా పోలీసులు అనుమానిస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీలు, వాహనం కదలికలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా ప్రత్యేక బృందాలు నిందితుల కోసం గాలిస్తున్నాయి.

### ఇంట్లోకి చొరబడి.. కుటుంబాన్ని బంధించి!

భగత్‌నగర్ చౌరస్తాలో జరిగిన మరో భారీ దోపిడీ నగర ప్రజలను భయాందోళనకు గురిచేసింది. అర్ధరాత్రి సమయంలో ఇంట్లోకి చొరబడిన సాయుధ దుండగులు కుటుంబ సభ్యులను తుపాకులు, కత్తులతో బెదిరించి బంధించారు. అనంతరం ఇంట్లోని బీరువాలను గాలించి సుమారు 54 తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.25 లక్షల నగదు, మొబైల్ ఫోన్లు దోచుకెళ్లారు. ఇంటి ముందు ఉన్న ద్విచక్ర వాహనాలను సైతం తీసుకెళ్లారు.

### నగరం నడిబొడ్డున గన్‌ల గర్జన!

ఈ ఘటనలకంటే ముందు కరీంనగర్ జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్‌లో జరిగిన సాయుధ దోపిడీ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. షోరూమ్‌లోకి దూసుకొచ్చిన దుండగులు సిబ్బందిని



తుపాకులతో బెదిరించి, ప్రతిఘటనకు దిగిన వారిపై కాల్పులు జరిపారు, సుమారు 20 నిమిషాల పాటు జరిగిన ఈ ఘటనలో పలువురు గాయపడగా, భారీగా బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. నగరం నడిబొడ్డున ఇంతటి సాయుధ దోపిడీ జరగడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది.

### ఒకటి తర్వాత ఒకటి.. ఇదేనా భద్రత?

ఏటీఎంలను గ్యాస్ కట్టర్లతో ధ్వంసం చేయడం.. అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి కుటుంబాలను బంధించడం.. పట్టపగలే జ్యువెలరీ షోరూమ్‌లో తుపాకులతో హల్‌చల్ చేయడం.. కరీంనగర్‌లో వెలుగుచూసిన ఈ ఘటనలన్నీ నేరగాళ్లు ఎంత పక్కా ప్రణాళికతో వ్యవహరిస్తున్నారో సూచిస్తున్నాయి. ఒక ఘటన జరిగిన తర్వాత మరో



ఘటన వెలుగులోకి రావడం నగర భద్రతపై ప్రజల్లో ఆందోళన పెంచుతోంది.

### కరీంనగర్.. దొంగలకు సేఫ్ జోన్‌గా మారుతోందా?

వరుస ఘటనల నేపథ్యంలో కరీంనగర్ దొంగలకు అడ్డాగా మారుతోందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో పోలీస్ గస్తీ మరింత పెంచాల్సిన అవసరం ఉందని, ప్రధాన రహదారులతో పాటు కాలనీలు, వాణిజ్య ప్రాంతాల్లోనూ నిఘాను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా సీసీ కెమెరాల నెట్‌వర్క్‌ను విస్తరించడం, అనుమానాస్పద వాహనాల కదలికలపై నిఘా పెట్టడం, అంతర్‌జిల్లా ముఠాల కదలికలను ముందుగానే గుర్తించడం కీలకంగా మారింది.

### వరుస దోపిడీలకు చెక్ ఎప్పుడు?

పీఎంజే జ్యువెలర్స్ దోపిడీ, భగత్‌నగర్ భారీ దోపిడీ, తాజాగా దుర్శెడ్‌తిమ్మాపూర్ ఏటీఎం చోరీలు.. ఘటనలు వేర్వేరు అయినప్పటికీ ప్రజల్లో కలుగుతున్న ఆందోళన మాత్రం ఒక్కటే. "ఇక మా నగరానికి భద్రత ఉందా?" అన్నదే. ప్రత్యేక బృందాలు దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను పట్టుకోవడంతో పాటు భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేయండి హిందూ ఉత్సవ సమితి

**చొప్పదండి, సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి):**



హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగే సామూహిక వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు హిందూ ఉత్సవ సమితి నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక హరిహర క్షేత్రంలో ఉత్సవ సమితి సభ్యులు సమావేశం నిర్వహించి గణనాథుల నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధ, ఐక్యతతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సామూహిక నిమజ్జనోత్సవంలో ఆత్మీయ హిందూ బంధువులు, భక్తులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సామూహిక నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, వ్యవస్థ ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునిందర్, నాయకులు దండే లింగయ్య, చిలుకూనూరి లక్ష్మీరాజం, దండే సత్యానందం, మంచికట్ల మల్లేశం, అనుకారి సాయికృష్ణ, బొద్దుల కోటేశ్వర్, తాడూరి విజ్ఞానచారి, చెల్లోజు శ్రీనివాస్, నాగభూషణం, తిరుపతి ఉన్నారు.

# పెద్దపల్లి 14వ వార్డులో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:**



పెద్దపల్లి పట్టణంలోని 14వ వార్డులో గణపతి భక్తుల కోసం స్థానిక కౌన్సిలర్ అస్లం పర్వేజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కౌన్సిలర్ అస్లం పర్వేజ్ స్వయంగా కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వంటల తయారీ నుంచి భక్తులకు భోజనం వడ్డించే వరకు ప్రతి అంశాన్ని దగ్గరుండి పరిశీలించారు. భక్తులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించడంతో కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా సాగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు, భక్తులు మాట్లాడుతూ.. అస్లం పర్వేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. 'హిందూముస్లిం భాయీ భాయీ' అనే స్ఫూర్తితో పాటు తెలంగాణలోని గంగాజమునా తెహజీబ్ సంస్కృతిని ప్రతిబింబించేలా అందరినీ కలుపుకొని కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు.

# శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెల్జిపూర్ లో ఘనంగా కుంకుమ పూజ

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు వేద బ్రాహ్మణుల చేత కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా నాయకులు శ్రీ దేశెట్టి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గవ్వల ఎల్లయ్య సుదగోని సంతోష్ నరి గే శ్రీనివాస్ చుక్క శ్రీనివాస్ జక్కుల నరసయ్య జక్కుల తిరుపతి చుక్క పరుశురాం సుదగోని వేణు ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఏం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయంలో గణనడునికి ప్రత్యేక పూజలు

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

తిమ్మాపూర్ మండలంలోని ప్రజాభవన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రత్యేక పూజ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట సింగిల్ విండో చైర్మన్ ఉత్కురి వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి అన్నప్రసాదవితరణ చేశారు ఈ కార్యక్రమనకి ముఖ్య అతిథిగా మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై గణపతికి పూజలు నిర్వహించినరూ ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి , సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మామిడి రాజు,పాక్స్ వైస్ చైర్మన్ తిరుపతి డైరెక్టర్ లు ఒగ్గు రమేష్ ,లక్ష్మి నరసింహ రెడ్డి అనిల్ ,నవీన్ రెడ్డి , ఎల్లారెడ్డి , సర్పంచ్ భారతి రెడ్డి ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రామస్వామి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పుష్పలత ,కాంగ్రెస్ నాయకులు రజిని, బంగారి ఆంజినేయులు మహిళలు పాల్గొన్నారు.



# కొలనూరు సింగిల్ విండో చైర్మన్ కు ఘన సత్కారం

## మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య





**కోనరావుపేట,సెప్టెంబర్.20 (ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం కొలనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన బొమ్మెన భాస్కర్ రావును, డైరెక్టర్లను కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బొమ్మెన భాస్కర్ రావుకు, డైరెక్టర్లకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కచ్చకాయల ఎల్లయ్య మాట్లాడుతూ "సింగిల్ విండో చైర్మన్ పదవి రైతులు మీపై ఉంచిన అపారమైన నమ్మకానికి నిదర్శనం. మీ సమర్థవంతమైన నాయకత్వంలో సహకార సంఘం మరింత బలోపేతం కావాలని ప్రతి రైతుకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా కృషి చేయాలి. మన కొలనూరు విండోను రాష్ట్రానికే మోడల్ విండోగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.నూతన చైర్మన్ బొమ్మెన భాస్కర్ రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తన ధ్యేయమని, రైతుల కష్టనష్టాలను దగ్గరుండి చూస్తూ వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కచ్చకాయల బాలరాజు,నాగారం సర్పంచ్ అప్పల నాగభూషణం, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం కోసం ఆమరణ నిరాహార దీక్ష అక్కెం నాగరాజు

*- అనంతారం బిక్కవాగు బ్రిడ్జి నిర్మాణమే డిమాండ్*

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం బిక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 21 నుంచి ఆమరణ నిరహార దీక్ష చేపడుతూనట్లు అనంతరం గ్రామానికి చెందిన అక్కెం నాగరాజు ఆదివారం రోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్లకోసం గుర్తుకు వచ్చిన ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసంమనకొండూర్ ఏం ఎల్ ఏకవ్వంపెల్లి సత్యనారాయణ కి విన్నవిస్తే గుర్తుకు రావడం లేదని ఎద్దేవ చేశారు గతంలో 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని హామీ ఇచ్చి నెల రోజుల గడువు ఇప్పటికే ముగిసినా పనులు పూర్తి కాలేదని ఆరోపించారు."ఓట్లు ముద్దు.. రోడ్లు వద్దా?" అంటూ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ను ప్రశ్నించారు.అనంతారం బ్రిడ్జి సమస్యపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.



# కరీంనగర్ లో భారీ వర్షం రోడ్లపై వరద.. వాహనదారులకు తిప్పలు

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

గత కొన్ని రోజులుగా వర్షాలు లేక ఎండ,ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న నగరవాసులకు ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం ఒక్కసారిగా ఉపశమనం కలిగించినా.. మరోవైపు తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెట్టింది. కొద్దిసేపు కురిసిన భారీ వర్షంతో నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లి రోడ్లపైకి నీరు చేరింది.దీంతో ప్రధాన రహదారులు,లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పలు ప్రాంతాల్లో రోడ్లపై భారీగా నీరు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు,కార్లలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.కొన్ని వాహనాలు నీటిలో చిక్కుకుని,మరికొన్ని నీటిలో మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది.డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపైకి చేరిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం నగరంలోని పలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.అయితే ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో అన్నదాన నిర్వాహకులు,భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మండపాల పరిసరాల్లోకి వర్షపు నీరు చేరడంతో అన్నదానం ఏర్పాట్లకు అంతరాయం కలిగింది.వర్షం నుంచి భక్తులను,ఆహార పదార్థాలను కాపాడేందుకు నిర్వాహకులు హుటాహుటిన ఏర్పాట్లు మార్చుకోవాల్సి వచ్చింది.



# సేవా స్ఫూర్తికి గుర్తింపు.. ప్రేరణ స్వచ్ఛంద సంస్థకు ఉత్తమ సేవ అవార్డు

**ముస్తాబాద్, సెప్టెంబర్ 20:(ప్రజా జ్యోతి):**

సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేషంగా సేవలందిస్తున్న ప్రేరణ స్వచ్ఛంద సంస్థకు 2026 సంవత్సరానికి ఉత్తమ సేవ అవార్డు లభించింది. భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో ఆదివారం భారత్ రక్తదాన్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థను ఉత్తమ సేవ అవార్డుకు ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు.సమాజ సేవలో భాగంగా సంస్థ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గుర్తించిన భారత్ రక్తదాన్ ఎన్జీవో ప్రతినిధులు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ప్రేరణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేడి సురేష్ అవార్డును అందుకున్నారు. సంస్థ సభ్యుడు ఎర్పుల వెంకట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. తమ సేవలను గుర్తించి ఉత్తమ సేవ అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.



# తాడికల్ గ్రామ సర్పంచ్ సుజాత అనారోగ్యంతో మృతి

## - శంకరపట్నం మండలంలో తీవ్ర విషాదం

**శంకరపట్నం. సెప్టెంబర్20 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ సర్పంచ్ సుజాత గారుఅనారోగ్యంతో మృతి చెందారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ ఆదివారం రోజున తుదిశ్వాస విడిచారు. సర్పంచ్ సుజాత గారి మృతి వార్త తెలియగానే తాడికల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**గ్రామానికి తీరని లోటు:**

సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, మహిళా సర్పంచ్ గా అందరితో కలుపుగోలుగా ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి ముందుండేవారని గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.సర్పంచ్ సుజాత గారి మృతి పట్ల ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శంకరపట్నం మండల ఇతర గ్రామాల సర్పంచ్ లు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



# పూర్వవిద్యార్థులకు సన్మానం

## - ఎల్లారెడ్డి పేట 1987-88 SSC బ్యాచ్

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పూర్వవిద్యార్థులు వారి సహచర పూర్వవిద్యార్థులైన బాల్య స్నేహితులు బాయికాడి రామచంద్రం దుమాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇటీవల ప్రభుత్వంచే అందుకున్న సందర్భంగా,మరియు బుర్క బాబ్జి నమస్తే తెలంగాణ పత్రిక విలేఖరి ఎల్లారెడ్డి పేట మండల ప్రెస్ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొందిన సందర్భాలను పురస్కరించుకుని ఎల్లారెడ్డి పేటలో సహచరులు తోటి పూర్వవిద్యార్థులైన బాల్య స్నేహితులు కలిసి ఆత్మీయంగా శాలువలు కప్పి,పూలమాలలు వేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది, ప్రతి ఏటా ఎప్రిల్ మాసంలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేదిక ఏర్పాటు చేసుకొని అందరం కలుసుకోవడం,సహచరుల శుభ-అశుభ కార్యక్రమాల్లో కూడా కలుసుకుంటు బాల్య స్నేహాన్ని పదిలంగా కాపాడుకుంటున్నాం,ఇలానే అందరు ఆయురారోగ్యాలతో ఉంటూ ఇంకా ఇలాంటి ఆత్మీయ కలయిక కార్యక్రమాలు మునుముందు మరెన్నో జరుపుకోవాలని కోరుకోవడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల కమిటీ అధ్యక్షులు పూజం భూమరాజు, కోశాధికారి గంట రమేశ్, బాయికాడి రామచంద్రం, బుర్క బాబ్జి,పొన్నాల తిరుపతి రెడ్డి,ఏలూరు రాజయ్య, కదిరే శ్రీనివాస్, రామచంద్ నాయక్, లక్ష్మరెడ్డి, వెంకట్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,బత్తుల బాబు,శ్రీశైలం, రఘురాములు,రవీందర్ రెడ్డి, రాజేశం, గంప నరేష్ లు పాల్గొన్నారు.

# వేములవాడలో గణనాథునికి ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**వేములవాడ,సెప్టెంబర్,20:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన గణేశ మండపంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.





# పొత్తూర్ వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పోత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాలలో (గల్లీ గణేష్ మండపం, కాపు వాడ వినాయక మండపం) రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న వితరణ ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ఉప సర్పంచ్ బండారి నరేష్ గౌడ్.వార్డు సభ్యులు ఆకుల అనిల్ కుమార్,ఏనుగుల మమతా నవీన్ కుమార్ నాయకులు సిద్ధం నరసయ్య,పుట్ట కుమార్,సిద్ధం సాగర్, ఆకుల మహేందర్, సిద్ధం రవి చందర్, శ్రీనివాస్, మోహన్, నరేష్, నునగొండ బాలయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, బండారి సన్నీ, కదురు సందీప్, శనిగరపు శ్రీనివాస్, దొమ్మాటి శ్రీహరి, గాండ్ల అనిల్, బండారి సాయి కిరణ్, గుంటి రాజు, ఇరుముల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# నేడు దివ్యాంగ పిల్లల ఉపకరణాల కోసం ఉచిత శిబిరం

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని దివ్యాంగుల పిల్లలకి 18 సంవత్సరాల్లోపు దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకరణాల కొరకు కృత్రిమ అవయవాల తయారీ కోసం కరీంనగర్ జిల్లా వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నారని తిమ్మాపూర్ మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు.ఈ శిబిరానికి హాజరయ్యేవారు విధిగా ఆధార్ కార్డు,సదరం యూడీఐడీ ధృవీకరణ పత్రాలు,ఆహార భద్రత కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలుబ్యాంక్ పాస్‌బుక్ తీసుకురావాలని .క్యాంపు ద్వారా వివిధ రకాల వైకల్యాలను నిపుణులు గుర్తించి అవసరమైన ఉపకరణాలు ఉచితంగా అందించును. ఈ అవకాశాన్ని తిమ్మాపూర్ మండలం వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు మండల ఐఈఆర్పీ రాపర్తి గణేష్ 7793986522 ను సంప్రదించండి పేర్కొన్నారు.

# బద్ది పోచమ్మ వీధిలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ

## - 'రాజన్న యూత్' ఆధ్వర్యంలో వేడుకలు.. పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, డీఎస్పీ



**వేములవాడ,సెప్టెంబర్,20:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ వీధిలో 'రాజన్న యూత్' (ఆర్ వై సి ) ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ సిద్ధి బుద్ధి వినాయకుని సన్నిధిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వేములవాడ పురపాలక సంఘం చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, డీఎస్పీ శ్రీనివాసులు హాజరయ్యారు. ముందుగా అతిథులు గణనాథుడికి వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతులు సమర్పించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను రాజన్న యూత్ ప్రతినిధులు, సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..**



స్థానికుల, భక్తుల సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని ఇంత వైభవంగా విజయవంతం చేయగలిగామని తెలిపారు. అన్నప్రసాద మహోత్సవానికి ఆర్థిక, భౌతిక సహాయ సహకారాలు అందించిన దాతలకు, స్థానిక వీధి ప్రజలకు, పాల్గొన్న భక్తులకు రాజన్న యూత్ ప్రతినిధులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న యూత్ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

## - నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా నిమజ్జనం జరపాలి: పుల్కం రాజు

## - వేములవాడలో భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు





**వేములవాడ,సెప్టెంబర్,20:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వెలిసిన వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం పుల్కం రాజు మాట్లాడుతూ.. ఎల్లుండి జరగనున్న వినాయక నిమజ్జనం సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు మున్సిపల్ మరియు పోలీస్ శాఖలు సూచించిన నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పరస్పరం సహకరించుకుంటూ శోభాయాత్రను, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు బియ్యం బస్తాల విరాళం అందించిన గట్టేపల్లి దీపక్

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా అలుగునూర్ పరిధిలోని 8వ డివిజన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 8వ డివిజన్ యువజన అధ్యక్షుడు గట్టేపల్లి దీపక్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వివిధ గణేష్ మండపాలకు ఆదివారం బియ్యం బస్తాలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులకు బియ్యం బస్తాలను అందజేసి గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని గట్టేపల్లి దీపక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ కల్వ మల్లేశం, డివిజన్ అధ్యక్షుడు సల్ల మహేందర్, గట్టేపల్లి రాజు, దొగ్గల అంజి, రేషావేణి వేణు, కదరి శ్యామ్, వొడ్డమాల కార్తిక్, సోల్లు శ్రీనివాస్, ఎడ్ల రాజు,చిందం చరణ్, లంక రవి, లంక అనివేష్, జాడి వంశీ, సిద్దు తదితరులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన గట్టేపల్లి దీపక్‌ను పలువురు అభినందించారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్,రామగుండం ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా మరో మహిళ తీవ్రంగా గాయపడింది. రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మొగ్ధుంపూర్ గ్రామానికి చెందిన దాడి శారద (50), కూకట్ల కనుకమ్మ రోడ్డు పక్కన నిల్చొని ఉండగా గోదావరిఖని వైపు నుంచి వచ్చిన బ్రీజా కారు వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శారద మృతి చెందింది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, ప్రమాదానికి గల కారణాలు, వాహనం వివరాలు, డ్రైవర్ ఆచూకీపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



# గణనాథులకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**చొప్పదండి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం కాట్నపల్లి, రుక్మాపూర్,చాకుంట, చొప్పదండి, అర్నకొండ గ్రామాలలో వినాయక మండపాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక నేతలతో కలిసి సందర్శించి, విఘ్నేశ్వరుడి దర్శనం చేసుకొని, ఆయా గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని రాష్ట్రంలో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్,కౌన్సిలర్ లు గుర్రం సుజీత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్, కనుమల్ల రాజశేఖర్,గుర్రం రాజేందర్ రెడ్డి,నాయకులు ఎన్నం మనోహర్, మునిగాల చందు తదితరులు పాల్గొన్నారు.




# అ మార ప్రసాద్ కు .యావ జీవ కారగార శిక్ష విధించాలి

**- బిజెపి పార్టీ .ఎస్సీ సెల్ మండల .**

**- మాజీ కన్వీనర్ పురుషోత్తం అనిల్ డిమాండ్.**

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

భారత రాజ్యాంగ నిర్మాత. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు. వ్యతిరేకంగా .కల్పితం అనే బుక్కు రాసిన. అ మార ప్రసాద్ ను. అరెస్టు చేయడం హర్షించదగ్గ విషయమని. ఎస్సి సెల్ మాజీ మండల కన్వీనర్ పురుషోత్తం అనిల్ అన్నారు. ఆయన ఆదివారం రోజున. ప్రజా జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ.అయినప్పటికీ .అతనిపై చట్టం యావ జీవ కారాగార శిక్ష విధించాలని. ప్రభుత్వాన్ని కోరారు. భారతదేశం కోసం అన్ని రకాలుగా త్యాగం చేసి. భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహా మేధావిని. అవ మా న పరచడం సరైనది కాదన్నారు .పోలీసు యంత్రాంగం చర్య తీసుకొని. ఇలాంటి సంఘటనలుమళ్లీ పునరావృతం .కాకుండా చూడాలని ఆయన కోరారు.



# రుక్మాపూర్ వక్ఫ్ బాధితులకు అండగా నిలవాలి

**- బాధితుల భూములను ప్రభుత్వం వక్ఫ్ పరిధినుండి తొలగించాలి**

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చొప్పదండి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలంరుక్మాపూర్‌లో నివాస గృహాలను అక్రమంగా వక్ఫ్ బోర్డులో నమోదు చేయటాన్ని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.రుక్మాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 18 పరిధిలోని 4 ఎకరాల నివాస స్థలాలు, గృహాలను ఎలాంటి ఆధారాలు లేకుండా వక్ఫ్ బోర్డు ఖాతాలో నమోదు చేయడం అన్యాయమని ఆరోపించారు.మండల బీజేపీ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం రుక్మాపూర్ గ్రామాన్ని సందర్శించి, వక్ఫ్ నమోదు వల్ల ఆందోళనలో ఉన్న బాధితులను పరామర్శించి వారితో మాట్లాడారు. సుమారు 60 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన దళిత, బహుజన వర్గాలకు చెందిన దాదాపు 40 మంది గ్రామస్తులు సర్వే నెంబర్ 18లోని 4 ఎకరాల భూమిని రిజిస్టర్డ్ సేల్ డీడ్ల ద్వారా కొనుగోలు చేశారని చెప్పారు. గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకుని, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించుకుని అక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వీరిలో పలువురు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఇళ్లు కూడా పొందారని పేర్కొన్నారు. ఖాస్రా పహాణీ నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చేంతవరకు రికార్డుల్లోని పట్టా, కబ్జా కాలమ్‌లలో పట్టా దారుల పేర్లే స్పష్టంగా నమోదై ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి భూమిని 2020లో రెవెన్యూ అధికారులు ఆధారాలు లేకుండా వక్ఫ్ బోర్డు ఖాతాలో చేర్చారని విమర్శించారు.ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేని సర్వే నెంబర్ 18ని



తక్షణమే వక్ఫ్ బోర్డు రికార్డుల నుంచి తొలగించి, తిరిగి బాధితుల పేర్లపైనే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాండ్ల సతీష్, కొలిమికుంట మాజీ ఎంపీటీసీ తోట కోటేశ్, ఎడ్ల సురేష్, దొంతీసారపు సంపత్, పెద్ది వీరేశం, ఓర్గల తిరుపతి బాధితులు బియ్యాల వెంకటేష్, సందనవేని కొమురయ్య, దాడి మల్లయ్య, దాడి కొమురయ్య, లంకా చంద్రమౌళి, దాసరి చంద్రశేఖర్, మెండే మహేందర్, బొమ్మిడి వినయ్, కొండ మల్లేశం, సందనవేణి బక్కయ్య, ముద్దం చందు, కాదాసి అఖిల్, పాలకుర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకిషన్ నగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 20,ప్రజా జ్యోతి:**

మెట్‌పల్లి పట్టణంలోని బాలకిషన్ నగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బాలకిషన్ నగర్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ అధ్యక్షులు తోట ప్రసాద్, బాలకిషన్ నగర్ కమిటీ అధ్యక్షులు తోట ప్రవీణ్, ఉపాధ్యక్షులు సాంబారి శ్రీనివాస్, కార్యదర్శి చందనగిరి రమేష్తో పాటు మర్రి మహేష్, పర్రి శంకర్, బోలుమల్ల వినయ్ కుమార్, గిరి అవదు రమేష్, కోరి రమేష్, బెజ్జారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# ఇంటింటా హనుమాన్ జెండా

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి )**

కట్టరాంపూర్ వినాయకనగర్‌లో గత 29 ఏళ్లుగా నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 'ఇంటింటా హనుమాన్ జెండా' కార్యక్రమాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పరివార్ జిల్లా బాధ్యులు డాక్టర్ రమణాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణం, మహాభారతం, భగవద్గీత వంటి గ్రంథాలను వారసత్వ సంపదగా భావించి భావితరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేయాలని అన్నారు.సీఏ నిరంజనాచారి మాట్లాడుతూ పిల్లలకు చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్పొరేటర్ సొగాని కొమురయ్య, సాన్వి విద్యాసంస్థల అధినేత యెర్రంశెట్టి మునీందర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై హనుమాన్ జెండా ఎగరాలనే సంకల్పంతో చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు.అనంతరం నిర్వహించిన పల్లకీసేవలో కాలనీవాసులు భజనలు చేస్తూ మేళతాళాలతో ఇంటింటికీ హనుమాన్ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమ రూపకల్పన, జెండాల విరాళానికి సహకరించిన పురోహితులు గోపికృష్ణ శర్మను కాలనీవాసులు అభినందించారు. కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గణనాథుని సన్నిధిలో ఐక్యత చాటిన వేములవాడ

## - ప్రభుత్వవిప్,ప్రత్యేకపూజలు..800మందికిఅన్నదానం

## - పండుగలుమానవసంబంధాలకు ప్రతీకలు:మున్సిపల్ చైర్మన్

## - ప్రభుత్వనిబంధనలుపాటిస్తూప్రశాంతంగానిమజ్జనంచేయాలి: డీఎస్పీ

**వేములవాడ,సెప్టెంబర్, 20 ప్ర జాజ్యోతి.**

వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి. వేములవాడ పట్టణంలోని భగ వంతరావు నగర్‌లో వైవైఎస్ బీ జీఆర్ కింగ్స్ యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఘనంగా పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు800 మందికి అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమానికి ఉరడి లక్ష్మిభూమయ్య దంపతులు దాతలుగా వ్యవహరించారు.

### గణనాథునికి ప్రత్యేక పూజలు

కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ గణనాథునికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ, ఐక్యతతో ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### పండుగలు ఐక్యతకు ప్రతీ కలు

మున్సిపల్ చైర్మన్ ఫుల్కం రాజు మాట్లాడుతూ పండుగలు ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు మానవ సంబంధాలను, సామాజిక ఐక్యతను చాటుతాయని అన్నారు. ప్రజలంతా కలిసిమెలిసి పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.





### నిబంధనలుపాటిస్తూనిమజ్జనం చేయాలి

వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పరస్పర సామరస్యంతో వ్యవహరిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తుమ్ మధు, పట్టణ ప్రధాన కార్యదర్శులు సిరాం ప్రసాద్ యాదవ్, ముప్పిడి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు, భగవంతరావు నగర్ ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు, వార్డు నాయకులు, వైవైఎస్‌బీజీఆర్ యూత్ నాయకులు బాలకిషన్, మహిళలు, యువకులు, బాలబాలికలు, తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఉరడి లక్ష్మిభూమయ్య దంపతులను నిర్వాహకులు అభినందించారు.

---

# అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ,సెప్టెంబర్,20:ప్రజాజ్యోతి.**

వేములవాడ ఆత్మ కమిటీ డైరెక్టర్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బండ మల్లేష్ తల్లి బండ హన్మవ్వ మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి భౌతికయానికి నివాళులు అర్పించి వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.





# జన్మదినం సందర్భంగా పట్టు వస్త్రాలు పంపిణీ, పంచాయతీ సిబ్బంది లక్ష్మీ, గంగవ్వలకు సన్మానం,

**ఎండపల్లి, సెప్టెంబరు 20, ప్రజా జ్యోతి**

మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు జెల్ల శ్రీనివాస్ తన పుట్టినరోజు సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది లక్ష్మీ, గంగవ్వలకు పట్టు వస్త్రాలు అందజేశారు. గ్రామంలో వారు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు శ్రీనివాస్ తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏడాది ఏదో ఒక చిన్న సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని, ఇందులో భాగంగానే ఈ ఏడాది పంచాయతీ సిబ్బందిని సన్మానించినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు సేవలందిస్తున్న సిబ్బందిని ప్రోత్సహించడం, వారి సేవలను గుర్తించడం తనకు సంతోషంగా ఉందన్నారు. వీరి వెంట గ్రామస్తులు, మిత్రులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా లింగార్చన

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం లింగార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కాశీ వేములవాడకు చెందిన రిత్వికులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మంత్రజపాలు నిర్వహించారు. కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగార్చన ద్వారా భక్తి, ఓర్పు, సహనం, జ్ఞానం, వివేకం పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. పండ్లు, పండ్ల రసాలు, ప్రసాదాలతో నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బర్ల సూరి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- అర్హులైన ప్రతి కుటుంబానికి కార్డు అందేలా చర్యలు : బర్ల సూరి

**మెట్ పల్లి, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి పట్టణంలోని 3వ వార్డు ఇంద్రానగర్లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల సూరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బర్ల సూరి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇంకా ఎవరికైనా స్మార్ట్ రేషన్ కార్డులు అందకపోతే వార్డులోని రేషన్ డీలర్ను సంప్రదించి కార్డులు పొందాలని సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి, రాష్ట్ర వెలుమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావుకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల వంశీ, తరి అక్షయ్, ఉల్లెందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# దీపాల వెలుగుల్లో గణనాథుడి సన్నిధి, సురారంలో వినాయక మండపం వద్ద సామూహిక దీపారాధన,

**ఎండపల్లి, సెప్టెంబరు 20, ప్రజా జ్యోతి**

ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద శనివారం సామూహిక దీపారాధన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై గణేష్ నామస్మరణ చేస్తూ సామూహికంగా దీపాలను వెలిగించారు. వందలాది దీపాల వెలుగులతో వినాయక మండపం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తుల నామస్మరణలు, భజనలతో పరిసర ప్రాంతం భక్తిమయంగా మారింది. శ్రీ గణేష్ యూత్ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించగా గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. వినాయక నవరాత్రుల సందర్భంగా రానున్న రోజుల్లో మరిన్ని ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు శ్రీ గణేష్ యూత్ సభ్యులు తెలిపారు.



# భక్తులకు అన్నప్రసాద వితరణ, వినాయక మండపం వద్ద భక్తుల సందడి,





**ఎండపల్లి, సెప్టెంబరు 20, ప్రజా జ్యోతి:**

మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు వినాయక మండపాల వద్ద నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు దానిలో భాగంగా గుల్లకోట గణేష్ మిత్రమండలి కొత్త రోడ్ ,అలాగే మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద శనివారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మండపాల వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. దీంతో వినాయక మండపాల పరిసర ప్రాంతం భక్తులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వివిధ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. అన్నదానం చేయడం ద్వారా భక్తులకు సేవ చేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన భక్తులు, మిత్రమండలి సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలి
- రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేయాలి
- మంత్రి అడ్లూరి

**బుగ్గారం సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు విస్తృతంగా వివరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బుగ్గారం మండలం శేకల్ల గ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు నూతనంగా ఎంపికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అసెంబ్లీలో వివరించారని మంత్రి పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ప్రతిపక్ష సభ్యులు సభకు హాజరుకాకుండా రాద్ధాంతం చేసి బయటకు వెళ్లారని విమర్శించారు.

## ధర్మపురి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ధర్మపురిలో మూతపడిన నైట్ కళాశాలను పునఃప్రారంభించడంతో పాటు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రోళ్లవాగు ప్రాజెక్టును పూర్తి చేయడంతో పాటు అక్కపల్లి లిఫ్ట్ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. రంగధాంపల్లి, యశ్వంతరావుపేట చెరువుల కూడిక పనులు చేపట్టి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని



పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల కోసం ధర్మపురి నియోజకవర్గానికి రూ.117 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని, అభివృద్ధి పనులకు ఆర్థికశాఖ అనుమతులు లభించాయని మంత్రి తెలిపారు. ధర్మపురికి బస్ డిపో సాధించడంతో పాటు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. బుగ్గారం మండల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు.

## 56 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు

బుగ్గారం మండలానికి చెందిన 56 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.15,54,400 విలువైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జాగంగి నందయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగునూరి నర్సాగౌడ్, మాజీ జెడ్పీటీసీ బాదినేని రాజేందర్, శేకల్ల సర్పంచ్ పర్స రమేష్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామాజీపేటలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుంకుమ పూజ మహా అన్నదానం ఇరుముడి సినిమా ప్రదర్శన...

**రాయికల్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలంలోని రామాజీపేటలో శ్రీ వినాయక నవరాత్రి





ఉత్సవాల సందర్భంగా శివాజీ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలతో పాటు మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుంకుమ పూజ అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా భక్తులు, యువత కోసం 'ఇరుముడి' సినిమా ప్రదర్శనను ఏర్పాటు చేశారు. సినిమా ప్రదర్శనకు గ్రామస్థులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వీక్షించారు. ఉత్సవాల సందర్భంగా రామాజీపేటలో ఆధ్యాత్మిక, భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో శివాజీ రెడ్డి యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

**జగిత్యాల రూరల్, సెప్టెంబర్20(ప్రజాజ్యోతి):**

జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమం ఘనంగా ముగిసింది. సామాజిక సేవా భావంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు, యువత, సంఘం సభ్యులు పాల్గొని పలువురికి భోజన వసతి కల్పించారు. అందరి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశామని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# వెలుగుకి నోచుకోని వైకుంఠధామం.. పట్టించుకోని విద్యుత్ అధికారులు

**మల్లాపూర్: సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి**

మనిషి అంతిమ యాత్ర సాగే ఆఖరి మజిలీలోనూ కష్టాలు తప్పడం లేదు. బతికుండగా ఎలాగూ కష్టాలు అనుభవిస్తున్న సామాన్యుడికి, పోయిన తర్వాత కాటిలోనూ అంధకారం స్వాగతం పలుకుతోంది. మండలంలోని రేగుంట గ్రామంలో ఉన్న వైకుంఠధామం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇక్కడ కరెంటు లేక రాత్రి వేళల్లో దహన సంస్కారాలు నిర్వహించడానికి గ్రామస్తులు, మృతుల బంధువులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రేగుంటలో ప్రభుత్వం లక్షలు వెచ్చించి వైకుంఠధామాన్ని నిర్మించినప్పటికీ, సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారుతోంది.వర్షాకాలం కావడంతో స్మశానం పరిసరాల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయని, చీకట్లో విష పురుగులు, పాముల భయంతో దహన సంస్కారాలకు వెళ్లాలంటేనే జనం జంకుతున్నారని వాపోతున్నారు ముఖ్యంగా ఇక్కడ విద్యుత్ సరఫరా లేకపోవడంతో స్మశాన వాటిక దట్టమైన అంధకారంలో మగ్గుతోంది. పగటిపూట పరిస్థితి ఎలా ఉన్నా సాయంత్రం లేదా రాత్రి వేళల్లో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు చేయడం నరకప్రాయంగా మారింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై రేగుంట



గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైకుంఠధామానికి కరెంటు లేక ఇన్ని ఇబ్బందులు పడుతున్నా సంబంధిత కరెంటు అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపిస్తున్నారు. మనిషికి ఇచ్చే కనీస గౌరవం ఆఖరి మజిలీలో దక్కకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది కళ్లు తెరవాలని, తక్షణమే స్పందించి రేగుంట వైకుంఠధామానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ ఏ రాములు

**మేడిపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ ఏ. రాములు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, బాధితుల ఫిర్యాదులను బాధ్యతగా స్వీకరించి సత్వర సహాయం అందించాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, మండపాల నిర్వహణ, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను ఓపికగా విని, ఫిర్యాదులను సక్రమంగా స్వీకరించి త్వరితగతిన పోలీస్ సహాయం అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ అందుబాటులో ఉండాలని డీఎస్పీ ఏ. రాములు తెలిపారు.





# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బీపీ పరీక్షలు

**రాయికల్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత షుగర్, బీపీ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది ప్రజలకు ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ వాసం ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, షుగర్ మరియు బీపీ వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు తీసుకోవాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి ఆరోగ్య సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ లయన్ మురళి గౌడ్, బత్తిని భూమయ్య, ఆడెపు రాంప్రసాద్, దాసరి గంగాధర్, సంకోజి అశోక్, పులి రమేష్, దివాకర్ రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్ ఆర్.ఎం.పి కట్కం శ్రీనివాస్ పట్టణ ప్రజలు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ కుటుంబానికి బీఆర్ఎస్ బాసట, రూ.21.36 లక్షల ఆర్థిక సాయం,

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా చెక్కు అందజేత,

**ఎండపల్లి, సెప్టెంబరు 20, ప్రజా జ్యోతి,**

ఎండపల్లి మండలం గుల్లకోటకు చెందిన బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దివంగత సింహాచలం జగన్ కుటుంబానికి ఆ పార్టీ అండగా నిలిచింది. జగన్ అకాల మరణంతో విషాదంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు రూ.21.36 లక్షల ఆర్థిక సాయం అందించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం తరఫున రూ.10 లక్షలు, ధర్మపురి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో సేకరించిన రూ.11.36 లక్షలు కలిపి ఈ మొత్తాన్ని అందజేశారు. శనివారం గుల్లకోటలోని జగన్ నివాసానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లారు. ముందుగా జగన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.21.36 లక్షల చెక్కును అందజేశారు. ఈ



సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి, ధర్మపురి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సింహాచలం జగన్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. జగన్



కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యువ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం






**రాయికల్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో యువ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్, జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ విజయ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అత్యవసర పరిస్థితుల్లో రక్తదాతల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. శిబిరంలో 32 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యువ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సుధాకర్, వినోద్, రఘు, రాఘవ్, మహేందర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట్ లో ‘ఇరుముడి’ చిత్రం ప్రదర్శన



**మల్లాపూర్ , సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి:**

మండలంలోని ముత్యాంపెట్ గ్రామంలో యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఆదివారం ‘ఇరుముడి’ చిత్రాన్ని ప్రదర్శించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను యువత, గ్రామస్తులు ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది.